ఏఐఏటీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు : ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్(ఏఐఏటీపీ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐడీఎల్ ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా పనిచేస్తున్నారని, అదేవిధంగా పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ నజీర్, సాలార్ బేగ్, ఉపాధ్యాయులు జబీబుల్లా, అబ్దుల్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన ఈఓ దుర్గారావు బాధ్యతలు

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు ఆర్.అగ్రహారంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నూతన కార్యనిర్వాహణాధికారిగా పాదార్తి దుర్గారావు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎండోమెంట్స్ కమిషనర్ శ్రీహరి జవహర్ లాల్ ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ(చిన్ని) దుర్గారావుకి ఛార్జ్ అప్పగించారు. అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి శక్తివంచన మేరకు కృషి చేస్తానని చెప్పారు. తన నియమానికి కృషి చేసిన శాసనసభ్యులు ముస్తఫా, మద్దాలి గిరిధర రావు, శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పోలీస్ వ్యవస్థ ఉందా?

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో ప్రత్యేకించి సత్తెనపల్లిలో పోలీస్ వ్యవస్థ ఉందా అంటూ జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. లా అండ్ ఆర్డర్ పనిచేస్తుందా అని నిలదీశారు. తమ వ్యక్తిత్వాన్ని, ఆత్మాభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని చంపుకుని వైసీపీ నేతల సేవలో పోలీసులు ఇంతలా తరించాలా అన్నారు. వృత్తికి న్యాయం చేయలేక వైసీపీ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తలేక సామాన్య ప్రజలకు భద్రత కల్పించలేక అనుక్షణం ఆత్మవంచన చేసుకొని విధులు నిర్వహించటం అవసరమా అంటూ ప్రశ్నించారు. పోలీసులు నేడు వైసీపీ నాయకుల అన్యాయాలకు, దుర్మార్గాలకు, దాష్టీకాలకు వెన్నుకాయాల్సిరావటం కన్నా హేయం ఇంకోటి ఉందా అన్నారు. ఇప్పటికైనా... మీరు చదివిన చదువుకు... వృత్తిని చేపట్టే ముందు చేసిన ప్రమాణానికి సార్థకత చేకూర్చాలని కోరారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఐజీ

విశాలాంధ్ర-గుంటూరు : నగరంలోని కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను గుంటూరు రేంజ్ ఐజీ సీఎం త్రివిక్రమ్ వర్మ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏసీ కళాశాల. పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని టీజేపీఎస్ కళాశాల, ఇతర కళాశాలలను సందర్శించి, పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, అడ్మిన్ ఏఎస్పీ సుప్రజా, వెస్ట్ ఇంచార్జ్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్య, కొత్తపేట సీఐ శ్రీనివాస్ రెడ్డి, పట్టాభిపురం సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా మిరప కోతలు

విశాలాంధ్ర-తాడికొండ : మండలంలో ముమ్మరంగా మిరప కోతలు సాగుతున్నాయి. ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా రైతులు అధిక మొత్తంలో మిర్చి పంటను సాగు చేస్తున్నారు. మండలంలో 17 వేల ఎకరాలలో రైతులు మిర్చి పంటను సాగు చేస్తున్నారు. పంట చేతికి రావడంతో మిరప కోతలు సాగుతున్నాయి. ఇప్పటికే కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల నుంచి కూలీలు వచ్చారు. పొలాలపై డేరాలు వేసుకొని నివాసం ఉంటున్నారు. కూలీలకు రూ.350 చెల్లిస్తున్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పోలేరమ్మ గుడి వద్ద పట్టణ పద్మశాలియ బహూత్తమ సంఘం కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నగరానికి చెందిన జంజనం అనుదీప్ అనే బిటెక్ విద్యార్థికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు హాజరయ్యారు. సంఘం ప్రధాన కార్యదర్శి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామర్ల కుబేరస్వామి, సంఘం నాయకులు చింతక్రింది కనకయ్య, గంజి రవీంద్రనాథ్, తాటిపాముల లక్ష్మీపెరుమాళ్, జంజనం బిక్షారావు పాల్గొన్నారు.

విజ్ఞాన్ నిరులాలో ముగిసిన 'హాక్‌థాన్-2023'

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు, పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రెండురోజుల పాటుగా జరుగుతున్న హాకథాన్-2023 ఆదివారం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాధిక వెల్లడించారు. సుమారు 16 గంటల పాటు మూడు రౌండ్‌లుగా నిర్వహించిన కోడింగ్ పోటీల్లో 60పైగా టీమ్‌లు పాల్గొన్నాయని తెలిపారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా మరమనిషి టెక్నాలజీ ప్రై లిమిటెడ్ సీఈఓ మోహన్, పర్పుల్ టెక్నాలజీస్ సీఈఓ ఖాదర్ వ్యవహరించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ పోటీల్లో విజ్ఞాన్ యూనివర్శిటీ టీమ్ మొదటి బహుమతిని కైవసం చేసుకోగా, వీవీఐటీ టీమ్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెరా సభ్యులు చందు సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతి వి.సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

దిగ్విజయంగా ముగిసిన సాహిత్య పోటీలు

విశాలాంధ్ర-తెనాలి : అరసం రాష్ట్ర మహాసభల సందర్భంగా గుంటూరు జిల్లా అరసం ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన సాహిత్య, సాంస్కృతిక పోటీలు రెండవ రోజు కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అరసం కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, తెనాలి అరసం కన్వీనర్ కె.బెన్‌హర్ బాబు, ఆహ్వాన సంఘ కోశాధికారి గోగినేని కేశవరావు, బడుగు మోహనరావు పర్యవేక్షణ చేయగా పినపాటి రవికుమార్, అస్మతున్నీసా, లక్ష్మి తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీలకు ముందు జరిగిన ప్రారంభసభనుద్దేశించి గోగినేని కేశవరావు తెనాలి ప్రాముఖ్యతను ఈ ప్రాంత కవులును గురించి వివరించగా సింగారావు విజేతలను అభినందించారు.

రూ.1.80 లక్షలతో ఇంటి నిర్మాణం సాధ్యమా?

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రస్తుత పరిస్థితులలో ఇంటి నిర్మాణం చేయాలంటే కనీసం రూ.5 లక్షలు కావాలని, అటువంటిది ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు ఏమేరకు సరి పోతాయో చెప్పాలని సీపీఐ నగర కార్య దర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. సీపీఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా గుంటూరు శివారు చంద్ర రాజేశ్వర రావు(సీఆర్) నగర్‌లో సీపీఐ బృందం ప్రచార కార్యక్ర మాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా జగనన్న ఇళ్ళ లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టింది. ఇంటి నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను సీపీఐ నాయకులు తెలుసుకున్నారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు సాధించే వరకు సీపీఐ మీకు అండగా ఉంటుందని భరోసానిచ్చారు. వారి ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడంలో భాగంగా సీపీఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22న విజయవాడలో తలపెట్టిన మహాధర్నాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రూ.5 లక్షలతో పాటు ఇనుము, ఇసుక, ఇటుక, సిమెంటు ఉచితంగా ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. లబ్ధిదారుల గోడు వినకుండా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళుతుండటంతో గుంటూరు నగరంలోని జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణాలు పునాదులకే పరిమితం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పది ఇళ్లు కూడా పూర్తి కాని పరిస్థితితో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇది చాలదన్నట్లు ఇళ్ళు నిర్మించుకోకపోతే స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి వెతలు తెలుసుకుని రూ.5 లక్షలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా మిగిలిన కొద్దిపాటి పనులు పూర్తి చేసి టిడ్కో గృహాలను లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నూతలపాటి చిన్న, దేవానాయక్, బాబు, ఉస్సేన్‌బి తదితరులు పాల్గొన్నారు.

దావోస్ వేదికగా ఉజ్వల భవిష్యత్తుకు అడుగులు: ఎంపీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశాల్లో భారత్ ఉజ్వల భవిష్యత్తుకు మరిన్ని నిర్మాణాత్మక పునాదులు పడ్డాయని గుంటూరు పార్లమెంట్ సభ్యులు, అమరరాజా గ్రూప్ కో ఫౌండర్ అండ్ చైర్మన్ గల్లా జయదేవ్ అన్నారు. అభివృద్ధిని, పర్యావరణ హితాన్ని సమతుల్యం చేసుకుంటూ పారిశ్రామికంగా శక్తివంతంగా నిలిపేందుకు దావోస్ వేదికగా చక్కటి ఫలితాలు సాధించిందని, రేపటి ప్రపంచంతో పోటీపడుతూ, సుస్థిర ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఈ వేదికను చక్కగా వినియోగించుకుంది. ఈ సందర్భంగా విఖ్యాత సంస్థల ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో జయదేవ్ చర్చల్లో పాల్గొన్నారు. అనేక రౌండ్‌టేబుల్‌లు, ప్యానెల్ చర్చలు, విధాన సమావేశాలలో పాల్గొన్నారు. భారతదేశం మరిన్ని పెట్టుబడులను ఆకర్షించగల మార్గాల గురించి గల్లా చర్చించారు. కేంద్ర మంత్రులు స్మృతి ఇరానీ, అశ్విని వైష్ణవ్, ఆర్‌కే సింగ్, డాక్టర్ మన్సుఖ్ మాండవియాతో భారతదేశాన్ని స్వావలంబనగా మార్చడంపై ఆలోచనలను పరస్పరం పంచుకున్నారు. అజర్‌బైజాన్ ఆర్థిక మంత్రితోనూ, అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్ర గవర్నర్‌తోనూ సమావేశమయ్యారు. అలాగే భారతీ ఎంటర్‌ప్రైజెస్ సీఈవో సునీల్ భారతీ మిట్టల్, మహీంద్రా అండ్ మహీంద్రా (ఆటో అండ్ ఫామ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ జెజురీకర్, భారత్ ఫోర్జ్ డిప్యూటీ ఎండీ అమిత్ కళ్యాణి, అపోలో టైర్స్ ఎండీ నీరజ్ కన్వర్ తదితర పరిశ్రమల ప్రముఖులతో జరిగిన సమావేశంలో ఆయన భవిష్యత్ పై మాట్లాడారు. దావోస్‌కు హాజరు కావడం ఇది నాల్గవ సారి అని, భారతదేశం యొక్క వృద్ధి పెరగడాన్ని చూశాను అని, తాజా గ్లోబల్ సవాళ్లు భారతదేశ ప్రొఫైల్‌కు మరింత సహాయపడిందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు సమయం ఆసన్నమైనదని జయదేవ్ డబ్ల్యూఈఎఫ్ వద్ద బహుళ మీడియా సంస్థలతో మాట్లాడారు.

ఏఐటీయూసీ, ఇస్కఫ్ ఆధ్వర్యంలో లెనిన్ వర్ధంతి

విశాలాంధ్ర-తెనాలి : ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి జరిగే పోరాటానికి వీఐ లెనిన్ చూపిన బాట నేటికీ దిక్సూచిల కొనసాగుతుందని ఇస్కఫ్ తెనాలి డివిజన్ అధ్యక్షులు, ఏఐటీయూసీ తెనాలి అధ్యక్షులు ఎస్.గురుబ్రహ్మం నివాళులర్పించారు. తెనాలి గాంధీ నగర్‌లో ఇస్కఫ్ కార్యాలయంలో ఆదివారం లెనిన్ 99వ వర్ధంతి సభ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. గురుబ్రహ్మం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సోషలిజం ఎలా ఉంటుందో మానవాళికి ఆచరణలో చూపించిన మహోన్నతుడు లెనిన్ అన్నారు. మార్క్స్ సైందాత్మక సూత్రాలతో దోపిడి సామ్రాజ్యవాద శక్తుల నుంచి పీడిత తాడిత వర్గాల విముక్తి కోసం సాయుధ పోరాటం నడిపి విజయం సాధించిన ఘనత లెనిన్‌కే దక్కుతుందన్నారు. రాచరిక పాలనకు వ్యతిరేకంగా విప్లవ పోరాటాలు చేసి ప్రథమ సోషలిస్ట్ రాజ్యాన్ని స్థాపించిన విప్లవకారుడు లెనిన్ అన్నారు. నేటికీ ప్రపంచంలో కొన్ని దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా కొనసాగుతున్నాయన్నారు. అధ్యక్షత వహించిన బొల్లిముంత కృష్ణ లెనిన్ జీవిత విశేషాలను వివరించారు. ఇస్కఫ్ జిల్లా కార్యదర్శి మునిపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ కార్యకలాపాలు నేటి నుంచి లెనిన్ స్ఫూర్తిగా కొనసాగిస్తామన్నారు. లెనిన్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ, ఏఐటీయూసీ తెనాలి డివిజన్, ఇస్కాఫ్ తెనాలి డివిజన్ అధ్యక్షులు ఎస్.గురుబ్రహ్మం, ఇస్కఫ్ జిల్లా కార్యదర్శి మునిపల్లి శ్రీకాంత్, ఏఐటీయూసీ నాయకులు జి.వెంకటేశ్వరరావు, బి.శివ, శ్రీనివాసరావు, కె.ప్రవీణ్, బోయపాటి నాగరాజ, రాష్ట్ర వార్త ఎడిటర్ కె.రమేష్, డి.నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌కు రహదారి ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నందివెలుగు రోడ్డు బస్టాండ్ వెనుక వైపు గల అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద గల ప్రహరీ తొలగించి అర్బన్ హెల్త్ సెంటర్‌కు రహదారి ఏర్పాటు చేయాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వై.ఎస్.ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రానికి రహదారు లేకుండా కొందరు షాపులు నిర్మిస్తున్నారని దినపత్రికలో వచ్చినందున సదరు ప్రాంతాన్ని పరిశీలించి అలాగే రహదారికి అడ్డుగా ఉన్న ప్రహరీని తొలగించి రహదారి ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. షాపులు నిర్మించుకొను వారు వారికి కేటాయించిన స్థలంలోనే నిర్మించుకోవాలని అర్బన్ హెల్త్ సెంటర్‌కు సంబంధించిన స్థలంలోకి ప్రవేశించరాదని తెలియచేశారు. గులాం రసూల్, కార్పొరేటర్లు ఇర్రి ధనలక్ష్మి సాయి,షేక్ మహమూద్ పాల్గొన్నారు.

నరసింహున్ని దర్శించుకున్న కేంద్ర సహాయ మంత్రి

విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్ర సహాయ మంత్రి భారతీ ప్రవీణ్ పవార్ మంగళగిరి నృసింహున్ని ఆదివారం దర్శించుకున్నారు. తొలుత పానకాల స్వామిని దర్శించుకుని అనంతరం దిగువ సన్నిధిలో గల నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రామకోటిరెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వైద్య రంగాన్ని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. మంగళగిరిలో నిర్మించిన ఏయిమ్స్ హాస్పిటల్ సేవలు రానున్న కాలంలో మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. మంత్రి వెంట బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణ రాజు, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శులు పాతూరి నాగభూషణం, మాగంటి సుధాకర్ యాదవ్, అధికార ప్రతినిధి చందు సాంబశివరావు, సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, మంగళగిరి పట్టణ అధ్యక్షుడు ఆకురాతి నాగేంద్రం, జగ్గారపు రాము, జగ్గారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ జన్మదినం సందర్భంగా 'దువా'

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గుంటూరు పార్లమెంట్ పరిధిలో మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ గని ఆధ్వర్యంలో మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రుస్తుం బాబు కార్యాలయంలో ఆదివారం కేక్ కట్ చేసి, మైనార్టీ మత పెద్దలతో దువా చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ గని మాట్లాడుతూ లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్రతో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. లోకేష్ పాదయాత్ర 400 రోజులు దిగ్విజయంగా జరగాలని, ప్రతి ఒక్కరూ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి చంద్రబాబు అభివృద్ధి పాలన రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పల్నాడు మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీర్ అలీ, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అనీఫ్, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ జిల్లా అధ్యక్షులు కరీముల్లా, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మహమ్మద్ అలీ, అనంతపురం జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ, బాపట్ల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ ఖాసిం, ప్రధాన కార్యదర్శి షేక్ హుస్సేన్, ఒంగోలు పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి హనీఫ్ అహ్మద్, నెల్లూరు జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఇమామ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కొనసాగించాలి

విశాలాంధ్ర-గుంటూరు : ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దం పాల్ విజయ కుమార్, గుంటూరు నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్‌లు డిమాండ్ చేశారు. గుంటూరు రాజీవ్‌గాంధీ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో అమలు చేసిన ఎస్సీ, ఎస్టీ పథకాలు నేటి ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి అమలులోకి తెచ్చారని, ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలు లబ్ధి పొందినప్పటికీ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్వీర్యం చేశాయని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ పథకానికి నిధులు కేటాయించలేదని పాల్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన 27 పథకాలు కూడా తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఎస్టీ, ఎస్సీ సబ్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కొనసాగించాలని, ఆ నిధులను వారి అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేయాలని కోరారు. అంబేద్కర్ విదేశీ విద్యా పథకానికి ఆయన పేరునే పెట్టాలని, ఆ పథకానికి కూడా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

23న సర్టిఫికేట్ల వెరిఫికేషన్

విశాలాంధ్ర-గుంటూరు : స్కూల్ అసిస్టెంట్ పోస్టులలో సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు వారికి గల అర్హతల మేరకు పాఠశాలలో అవసరమైన సబ్జెక్టును నింపి, వారికి నెలకు రూ.2500 టీచర్ ఎలవెన్సు ఇవ్వనున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారని డీఈఓ పి.శైలజ తెలిపారు. ఇంకా మిగిలిన 30 శాతం డీఎస్సీ కోటా ఖాళీలను కూడా (బయోలాజికల్ సైన్స్, ఇంగ్లీష్, సోషల్ స్టడీస్) భర్తీ చేయడానికి తదుపరి సీనియార్టీ జాబితాలో ఉన్న ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఈ నెల 23వ తేదిన సర్టిఫికేట్ వెరిఫికేషన్ స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ ఉర్దూ బాయ్స్ హైస్కూల్‌లో ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబితాలను http:deognt.blogspot.com/లో ఉంచినట్లు తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో హాజరుకావాలని కోరారు.

గంగానమ్మ చెరువు నివాసితులకు అండగా ఉంటాం..

నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య

విశాలాంధ్ర-మంగళగిరి : కురగ్గలు గంగానమ్మ చెరువు నివాసులకు సీపీఐ అండగా ఉంటుందని మంగళగిరి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కురగల్లులో సీపీఐ ఆధ్వర్యంలో గంగానమ్మ చెరువు నివాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో గంగానమ్మ చెరువు పరిధిలో గత 40 ఏళ్లుగా నివాసముంటున్న నిరుపేదల ఇళ్లను తొలగిస్తామంటూ సీఆర్‌డీఏ నోటీసులు ఇవ్వడం అమానుషం అన్నారు. బాధితులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా ఖాళీ చేయాలనడం పట్ల మండిపడ్డారు. గతంలో కూడా ఇదే విధంగా సీఆర్‌డీఏ అధికారులు నోటీసులు ఇవ్వడంతో సీపీఐ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి భారీ ఎత్తున ఆందోళన చేశామన్నారు. స్థానిక తహశీల్దార్, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి మెమోరాండం కూడా ఇచ్చామన్నారు. అప్పుడు నోటీసులను వెనక్కి తీసుకొని మళ్లీ ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దృష్టికి గతంలో తీసుకువెళ్లడంతో సమస్య సద్దుమణిగిందని, మళ్లీ సీఆర్‌డీఏ అధికారులు నోటీసులు ఇవ్వడం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పెద్దఎత్తున ప్రభుత్వం సిద్ధమైనట్లు కనిపిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల జీవితాలతో రాజకీయం చేస్తున్నట్లు కనిపిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే గంగానమ్మ చెరువు వాసులకు, సీఆర్‌డీఏ అధికారులు ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనకు భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధమవుతుందని, ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, ఆర్దల వెంకట్రామయ్య, శ్రీనివాసరావు, తోటా వెంకటరామయ్య, గోవిందులు, ఆళ్ళ గోపి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెవి, ముక్కు, గొంతు సమస్యలపై నిర్లక్ష్యం తగదు..

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వృద్ధాప్యంలో వచ్చే చెవి, ముక్కు, గొంతు సమస్యలు అధికమవుతూ ఉంటాయని, వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని సీనియర్ ఈఎన్‌టీ వైద్యులు డాక్టర్ బయ్యా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం ఉదయం 'చెవి, ముక్కు, గొంతుసమస్యలుపై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినికిడి లోపాలు, చెవిలో హోరు, తల తిరగటం, ముకు వెంట రక్తం కారటం, వాయిస్‌లో మార్పులు ఈఎన్‌టీ సమస్య లుగా చెప్పుకోవచ్చన్నారు. అయితే చెవిలో గుబిలి గడ్డ కట్టడం, వినికిడికి సంబంధించిన చెవి నరాలు దెబ్బతినటం, మిడిల్ ఇయర్‌లో వినికిడి యంత్రాంగం డామేజ్ అవ్వటం, ఇంటర్నల్ ఇయర్‌లో లోపాలు ఏర్పడటం, కొన్ని గొంతు వ్యాధులు వినికిడి లోపానికి కారణమని తెలిపారు. వినికిడి లోపం ఉన్నప్పుడు ఈఎన్‌టీ స్పెషలిస్టను సంప్రదించాలని కోరారు. చెవి పొరకు కన్నంపడితే దానికి సర్జరీ చేస్తారని, ఆడియోగ్రామ్ ద్వారా వినికిడికి సంబంధించిన పరీక్ష చేసి హియరింగ్ ఎయిడ్స్‌ని సూచిస్తారని ఆయన వెల్లడించారు. ముక్కుకు తెలియకుండా దెబ్బతగలటం, ముక్కును గట్టిగా చీదటం, ముక్కులోకి వేలు పోనిచ్చి తిప్పటంలాంటి వాటి వలనే కాకుండా కొన్ని ఇన్‌ఫెక్షన్లు కూడా ముక్కు వెంట రక్తం కారటానికి కారణమవుతాయని అన్నారు. సైనసైటిస్ ఉన్న వాళ్ళలో.. ముక్కులో క్యాన్సర్ గడ్డలు వచ్చినా రక్తం కారుతుందని, వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. వేడి చేసిందని సరిపెట్టుకోవద్దని, స్వరపేటికకు ఇన్‌ఫెక్షన్ వచ్చినా వాపు రావటం వల్ల గొంతు బొంగురు పోవటం, మాట్లాడలేకపోవటం జరుగుతుందన్నారు. అవగాహన సంస్థ సభ్యులు శ్రీనివాసరావును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ ఆరోగ్య సభలో కొండా శివరామిరెడ్డి, ఘనశ్యామాచార్యులు, సాయిరాం పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

కొండలరావు సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ దేవరపల్లి కొండలరావు (డీకే) చేస్తున్న సేవలు వెలకట్టలేనివని గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు కొనియాడారు. ఆదివారం తన కార్యాలయంలో కొండలరావును శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం డైమండ్ బాబు మాట్లాడుతూ కొండలరావు నిరంతరం పేద పిల్లల మధ్య ఉంటూ వారికి అవసరమైన మౌళిక వసతులు కల్పించడం గొప్ప విషయమన్నారు. చదువే పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని అవగాహన కల్పించడం... రోడ్లు మీద జీవిస్తున్న యాచకులకు దుప్పట్లు, ఆహారం అందించడం... పోటీ పరీక్షల సిద్ధమయ్యే విద్యార్థులకు మోడల్ పరీక్షలు నిర్వహించడం వంటి కొండలరావు సేవలకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేనివని అన్నారు. కరోనా సమయంలో ప్రతిరోజు మాస్కులు, శానిటైజర్లు, ఆహారం, మందులు అందించటంతో ఎన్నో అవార్డులు కూడా పొందినట్లు తెలిపారు. మహిళలకు ధైర్యం, భరోసా ఇచ్చే 'సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ఫర్ ఉమెన్' కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు.

ఛానళ్ల తీరుపై 'సుప్రీం' ఆగ్రహం సబబే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వార్తల ప్రసారంలో పలు చానళ్ల తీరును ఆక్షేపిస్తూ సుప్రీంకోర్టు చేసిన తీవ్ర వ్యాఖ్యలు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయని, బాధ్యతారాహిత్యంతో అవి సమాజాన్ని చీలుస్తున్నాయనే సుప్రీం మాటలు వాస్తవాలేనని అవగాహన సంస్థ సభ్యులు అభిప్రాయపడ్డారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో "భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో చానళ్ళ విపరీత పోకడలు"అనే అంశంపై వక్తలు చర్చించారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ బాధ్యతారాహిత్య ప్రసారాలతో సమాజంలోని సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి విఘాతం కలిగించే ఛానళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీంకోర్టు జడ్జీల అభిప్రాయంతో ప్రతి పౌరుడు ఏకీభవిస్తున్నాడన్నారు. విద్వేష ప్రసంగాలు సమాజం పాలిట పెను బెడదగా పరిణమించాయని ఆవేదన వ్యక్తంచేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగని రీతిలో చానళ్ళ కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యావేత్త ఆర్వి సింగరయ్య మాట్లాడుతూ చానళ్లు తమలో తాము పోటీ పడితూ ప్రతి దానిని సంచలనాత్మకంగా మారుస్తున్నాయని, చాలా సార్లు టీవీల్లో లైవ్ చర్చల్లో పాల్గొన్న యాంకర్లు తామే సమస్యలో భాగంగా మారిపోతున్నారన్నారు. టీవీలు చూపించే దృశ్యాలతో పరిణితి లేని చాలామంది రెచ్చిపోతున్నారన్నారు. ఈ చర్చలో సీహెచ్ అనంతరామయ్య, సుబ్బారెడ్డి, ఎస్.రవిబాబులు కూడా ప్రసంగించారు.

ముస్లిం జాతిని వైసీపీకి తాకట్టు పెట్టొద్దు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోని ముస్లిం పెద్దలు ముస్లిం జాతిని ఆ పార్టీకి తాకట్టు పెట్టవద్దని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ వజీర్ అన్నారు. ఆదివారం స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో లాల్ వజీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల కాలంలో మైనార్టీల అభివృద్ధికి ఏ ఒక్క కొత్త పథకం తీసుకొచ్చిన పాపానపోలేదని దుయ్యబట్టారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విదేశీ విద్య ద్వారా ఎంతో మంది ముస్లిం పిల్లలు విదేశాలలో చదువుకున్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దుల్హన్ పథకం, షాదిఖానాలు, కబరిస్తాన్, మజీద్, ఉర్దూ ఘర్‌లు ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుకే చెల్లిందన్నారు. సభలు పెట్టి పొగడటం కాకుండా ముస్లింలకు రావాల్సిన పథకాలు ఇవ్వాలని నిలదీయాలని వారిని కోరారు. టీడీపీ నాయకులు షేక్.జాన్‌సైదా, షేక్.ఖాశీం, షేక్.హుస్సేన్, షేక్.షాహిద్ బాబు, నూర్జహాన్, హసీనా, నసీమా, నస్రీన్ తదితరులు ఉన్నారు.

ఇండియాకు అవసరమైంది చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశానికి ఏది అవసరమైతే దానిని చేయడమే ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ లక్ష్యమని ప్రముఖ చీఫ్ రేడియోలజిస్ట్ డాక్టర్ ఆదినారాయణరావు అన్నారు. స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆదివారం విద్యార్థులకు 'ఇండియన్ టైమ్ మెడికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో' అండ్ క్రియేటింగ్ న్యూ ఐడియాస్'అనే అంశంపై ప్రాక్టికల్‌తో కూడిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ అంటేనే ప్రాక్టికల్స్, ఎక్స్‌పెరిమెంట్స్ అని, ఇవి లేకుండా సైన్స్ సబ్జెక్ట్‌ను బోధించడం వలన విద్యార్థులకు ఆసక్తి ఉండదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇండియాలో సైంటిఫిక్ ఎలివేషన్స్ రావాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు థియరీ కాకుండా సైన్సును ప్రాక్టికల్‌గా చూపించాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. లివర్, కిడ్నీలో యూరిన్ ఎలా ప్రొడ్యూస్ అవుతుంది... అది బ్లాడర్‌లోకి ఎలా ట్రాన్స్‌ప్లాంట్ అవుతుంది.. బ్లడ్ వెజెల్స్‌లో బ్లడ్ ఫ్లో ఎలా జరుగుతుంది అనే అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించినట్లు పేర్కొన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 27వ తేదీ నుంచి నారా లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం తాడేపల్లి స్థానిక టీడీపీ కార్యాలయంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాడేపల్లి పట్టణ బీసీ సెల్ సమా వేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దానబోయిన సుందరరావు యాదవ్ మాట్లాడుతూ వైసీపీ వారు ఎన్ని అడ్డంకులు సృష్టించిన లోకేష్ పాదయాత్ర విజయవంతం అవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ముఖ్యమంత్రిగా చంద్రబాబు అవుతారని జోస్యం చెప్పారు. పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చల్లా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దామర్ల దుర్గారావు మాట్లాడుతూ లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్రకు తాడేపల్లి పట్టణ బీసీ సెల్ తరఫున సంపూర్ణమైన మద్దతు తెలుపుతున్నామని పాద యాత్రకు అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. మంగళగిరి నియోజకవర్గ టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కేటీవీ ప్రసాద్ మాట్లాడుతూ బీసీలు ఐక్యతగా ఉండి పార్టీ కోసం కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు కంభం సాయి చంద్, డి.సింహా చలం, లంకే సూర్యం, టి.బాజీ బాబు, పోటాబత్తి శ్రీనివాసరావు, టి.వెంకట్రావు, వి.వెంకటేశ్వర్లు, గోలి, మండవ గోపాలరావు, సౌరి, ఎన్.శశి కుమార్, పి.శ్రీను, సిహెచ్ లక్ష్మయ్య, వలి, కె.వెంకటేశ్వర్లు, సిహెచ్ రంగయ్య, కోటేశ్వరరావు, టి.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాసరారావు పాల్గొన్నారు.

జీఓ విడుదల పట్ల హర్షం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎస్సీ, ఎస్టీల సంక్షేమం అభివృద్ధి కోసం ఉద్దేశించిన సబ్ ప్లాన్ చట్టాన్ని మరో పదేళ్లు పొడిగిస్తూ జీఓ నంబర్7ను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అభినందనలు తెలుపుతున్నట్లు దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లాడి దేవ కుమార్ తెలిపారు. చట్టాన్ని పారదర్శకంగా అమలు చేసి దళిత, గిరిజనుల్లో జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చట్టం అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి సబ్ ప్లాన్ నిధుల ఖర్చు, ఆయా వర్గాల్లో వచ్చిన అభివృద్ధిపై ప్రత్యేక అధ్యయనం చేసి నివేదికను అసెంబ్లీలో పెట్టి చర్చించాలని దేవకుమార్ సూచించారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అట్టహాసంగా వైవీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు, చలపతి సంస్థల అధినేత వైవీ ఆంజనేయులు జన్మదిన వేడుకలను తెలుగుదేశం శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆటోనగర్ నుంచి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ భవన్ వద్ద అన్న క్యాంటీన్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వంద రోజులకు పైగా ఆయన అన్న క్యాంటీన్ ద్వారా నిరంతరం పేదలకు ఆహారాన్ని ఉచితంగా అందిస్తున్నారు. పార్టీ శ్రేణులు రాష్ట్ర, నియోజకవర్గ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకను ఎన్టీఆర్ భవన్‌లో కట్ చేశారు. భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. రానున్న ఎన్నికలకు ప్రధాన అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న వైవీకి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిధిలోని మల్లాది గ్రామంలో కొలువుతీరి ఉన్న అభయ ఆంజనేయ స్వామి వారి పూజా కార్యక్రమాల్లో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆదివారం పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ వారు శంకరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ మాజీ చైర్మన్ వెంపజ్వాల లక్ష్మీ నరసింహారావు, మాజీ సర్పంచ్ భవిరిశెట్టి హనుమంతరావు, సర్పంచ్ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామి వారిని సేవించారు.

వైభవంగా వార్షికోత్సవ తిరునాళ్లు

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని మల్లాది గ్రామంలో స్వయంభూగా వెలసిన వటవృక్షాంతర్గత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి అమ్మవార్ల 46వ వార్షికోత్సవ తిరునాళ్ల, ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు పాల్గొన్నారు. స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శంకరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

లెనిన్ వర్ధంతి

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక బీసీ కాలనీలో గల భగత్‌సింగ్ భవనంలో రష్యన్ సోషలిస్టు వ్యవస్థాపకులు లెనిన్ 99వ వర్ధంతి శనివారం రాత్రి జరిగింది. లెనిన్ చిత్రపటానికి భగత్‌సింగ్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెనిన్ ఆలోచనలు ప్రపంచానికి అవసరమన్నారు. గుత్త పెట్టిబడిదారులు తమ లాభాల కోసం వివిధ దేశాల మధ్య విద్వేషాలు రగిలించి యుద్ధ సామానులు అమ్ముకుంటూ లాభాలు గడిస్తున్నారని అన్నారు. బడా పెట్టుబడిదారుల ఎత్తుగడలను గమనించి ప్రపంచ ప్రజలు, కార్మికులు ఐక్యంగా ఉద్యమించి సమసమాజం సాధించటమే లెనిన్ మహాశయునికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు ఎస్.రామకృష్ణంరాజు, శేషంరాజు, మస్తాన్‌వలి, వెంకటసుబ్బరాజు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-వినుకొండ: బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాల బాలికల చిత్రలేఖన పోటీలలో బహుమతి ప్రధానోత్సవం లోయోల హైస్కూలు వినుకొండలో నిర్వహించినట్లు ట్రస్టు అధ్యక్షులు బెజవాడ వెంకట నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ చిత్రలేఖనం ఊహకు రూపాన్ని ఇచ్చే ఒక చక్కని సాధనంగా ఉంటుందని ఈ కళకు పరిమితులు లేవని అన్నారు. ప్రత్యేక అతిథి కాకతీయ సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బెజవాడ వెంకట్రావు మాట్లాడుతూ ఆనాటి పల్లెలలో సహజమైన జీవనశైలికి వివిధ రకాలైన చిత్రాలు దర్పణాలు లాంటివి అని కొనియాడారు. చిత్రకళ పట్ల ఆసక్తి ఉన్నవారిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. ట్రస్టు అధ్యక్షులు బి.వి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యార్థుల యొక్క సృజనాత్మకతను పెంపొందించుటకు డ్రాయింగ్ టీచర్లను నియమించాలని కోరారు. నవంబర్లో జరిగిన రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హైస్కూల్ హెచ్.ఎం ఫాదర్ రవి, మద్దుకూరి ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.అశోక్, కే.కే మిత్రమండలి జిల్లా అధ్యక్షులు కే కోటేశ్వరరావు, ప్రముఖ కవి కే.జే రమేష్, వార్డు కౌన్సిల్ పి.వి.సురేషు, యువ నాయకులు మీసాల మురళీకృష్ణ యాదవ్, వాసిరెడ్డి లింగమూర్తి పాల్గొన్నారు.

ప్రభంజనంలా సాగిన జీవీ పాదయాత్ర

విశాలాంధ్ర-వినుకొండ: నారా లోకేష్ బాబు ఈనెల 27న చేపడుతున్న యువ గళం పాదయాత్రకు మద్దతుగా పల్నాడు జిల్లా టీడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదివారం చేపట్టిన పాదయాత్రకు ప్రజలు ప్రభంజనంలా తరలివచ్చారు. సంఘీభావంగా పల్నాడు జిల్లా టీడిపి నేతలు యరపతినేని శ్రీనివాసులు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, కోడెల శివరామ్, జులగంటి బ్రంహారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. లోకేష్ బాబు యువగళం పాదయాత్ర జయప్రదం చేయాలని నిలదీస్తూ జి.వి.పాదయాత్ర ముందుకు సాగింది. ఈ పాదయాత్రలో భాగంగా మండల పార్టీ అధ్యక్షుడు మీసాల మురళీ కృష్ణ యాదవ్, గుంటూరు సాంబశివరావు, జరపాల గోవింద నాయక్ ,కాట వెంకట కోటేశ్వరరావు, అకుమళ్ళ కాశిమ్, పి.వి సురేష్ బాబు, దాసయ్య దాసరి కోటేశ్వరరావు,పెమ్మసాని నాగేశ్వరరావు,వంకాయల పాటి పేరయ్య,మక్కేన కొండలు,రొద్దా వీరంజ నేయ రెడ్డీ,ముంద్రు సుబ్బారావు,రాపర్ల జగ్గారావు,లగడపాటి వెంకటరావు, శమేం ఖాన్, సౌదాగర్ జాని బాషా, మాడినేని ఆంజనేయులు,మద్దుకిరి రామ్ బ్రహ్మం,పత్తి పూర్ణచంద్రరావు,ముతీనేని ఏడుకొండలు,పేసాల వెంకట నారాయణ, గడి పుడి విశ్వనాథం,గద్దె వీర మస్తాన్ రావు, గన్నమనేని వెంకయ్య,ఆనంద్,వాసిరెడ్డి లింగ మూర్తి, బాచ్చు అంజిరెడ్డి, తిరుమల శెట్టి బాలయ్య,వీరగంధం ప్రసాదు నర్రా కిషోర్, బత్తుల గోవిందరాజులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రూ.5లక్షలతో పాటు ఇనుము, ఇసుక, ఇటుక, సిమెంటు ఉచితంగా ఇవ్వాల్సిందేనని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన క్రోసూరులో ఆదివారం సీపీఐ పోరుబాట వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి జగనన్న కాలనీ లబ్ధిదారులను విచారించగా ఒక్కొక్క ఇంటికి రూ.7 లక్షల పైన ఖర్చు అవుతుందని రూ.1.80 లక్షలు చాలవని అన్నారని శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికలప్పుడు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి ఒక సెంటు స్థలం ఇచ్చి గృహాలు మీరే నిర్మించుకోండని అధికారులతో లబ్ధిదారులను బెదిరించడం అన్యాయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగనన్న క్రోసూరు మండల సీపీఐ కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చినాక ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయారని అన్నారు. నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి పోతుగంటి నాగరాజు మాట్లాడుతూ ఒక ఇంటికి రూ.5 లక్షలు ఇచ్చేవరకు సీపీఐ పోరుబాట నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేసి అర్జీలపై సంతకాలు స్వీకరించారు. నియోజకవర్గ రైతు సంఘం అధ్య క్షులు కంచేటి పెద్దబ్బాయి మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సీపీఐ పోరుబాటలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్రోసూరు పట్టణ సీపీఐ కార్యదర్శి పసుపులేటి యాదగిరి, అంజమ్మ, వెంకటమ్మ, కె.మల్లేశ్వరి, అనురాధ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిలకలూరిపేట : జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బయమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పసుమర్రులో జగనన్న కాలనీని సీపీఐ నాయకులు పోరుబాట కార్యక్రమంలో భాగంగా సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రూ.1,80 లక్షలు ఇల్లు పూర్తిగా నిర్మించుకునేందుకు సరిపోవటం లేదని, రూ.5 లక్షలు అందజేయాలని లబ్ధిదారులు కోరారు. వారికి పార్టీ నాయకులు కరపత్రాలను అందజేశారు. సిమెంట్, స్టీలు, ఇటుకలు, ఇసుక, కంకర, కిటికీలు, తలుపులు తదితర నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో కేటాయించిన వ్యయం రూ.1.80 లక్షలు సరిపోవడం లేదన్నారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలైన రోడ్లు, కరెంట్, నీళ్ళు లేకుండా ఏ విధంగా కట్టుకుంటారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. టిడ్కో ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు స్వాధీనం చేయాలన్నారు. నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు చొప్పున స్థలం చొప్పున కేటాయించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు బాసటగా, వారి సమస్యలపై పోరాటా నికి సీపీఐ సిద్ధమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, పల్నాడు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి లలిత కుమారి, సీపీఐ నాయకులు బొంతా భగత్ సింగ్, శివ లీల, సుజాత, బొంతా శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వినుకొండ: జగనన్న కాలనీ గృహాల లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం 6వ రోజు సీపీఐ పోరుబాట కార్యక్రమంలో పాల్గొని వినుకొండ పట్టణంలోని 31 వార్డులో ఇంటింటికి తిరిగి జగనన్న కాలనీ లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో ఇది ముఖ్యమైన అంశమని రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తానని ఆ స్థలాలలో పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని రాష్ట్రంలో ఉన్న టిడ్కో గృహాలను గత ప్రభుత్వం డబ్బు కట్టించుకుని ఇస్తానన్నదని తను అధికారంలోకి వస్తే ఉచితంగా పంపిణీ చేస్తానని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారని విమర్శించారు. ప్రభుత్వం జగనన్న కాలనీ ఇళ్ల లబ్ధిదారులకు ఐదు లక్షలు ఇచ్చేవరకు టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేసే వరకు సీపీఐ పోరుబాట నిర్వహిస్తుందని ఫిబ్రవరి 6వ తేదీన లబ్ధిదారులతో కలెక్టర్ ఆఫీసుల వద్ద నిరసన, ఫిబ్రవరి 22న చలో విజయవాడ మహా ధర్నా నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, వెలుగోడు సాంబయ్య, కొప్పరపు మల్లికార్జునరావు, భాగ్యలక్ష్మి, సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో రహదారి భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలో 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా ఆదివారం నరసరావు'పేట ఆర్.టి.సి డిపోలో డ్రైవర్లకు, ఆర్.టి.సి సిబ్బందికి రోడ్ భద్రత పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కె.పరందామ రెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఆర్.టి.సి. ప్రయణమంటే భద్రతతో కూడుకున్నదని ప్రజలలో ఒక నమ్మకం ఉందని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా డ్రైవ్ చేయాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందని అన్నారు. ట్రాఫిక్ పెరిగిపోతున్న ఈ రోజుల్లో రోడ్ రూల్స్ ఖచ్చితంగా పాటిస్తేనే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని తెలిపారు. డ్రైవర్లు అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లకు లోను కావద్దని కోరారు. ఆర్.టి.సి. ఆర్.ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ అనుకోకుండా జరిగే ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ప్రమాదల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎం.వి.ఐ. సిహెచ్. రాంబాబు రోడ్ రోల్స్‌ను డ్రైవర్లకు వివరించారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ వీరాస్వామి, అధిక సంఖ్యలో డ్రైవర్లు, మెకానిక్‌లు పాల్గొన్నారు.

ఎడ్ల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని జిల్లా స్పోర్ట్స్ స్టేడియంలో వరుసగా నాలుగు ఏడాది శ్రీ గోపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మెమోరియల్ రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బండలాగు పోటీలను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎడ్ల పందాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. సంక్రాంతి పండుగ తరువాత రైతుల్లో ఉత్సాహం నింపేం దుకు గత నాలుగేళ్లుగా రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగు పోటీలను నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో సుమారు 150 జతుల ఎడ్లు రెండు తెలుగు రాష్ట్రాల నుండి పాల్గొంటున్నాయని, 8 విభాగాల్లో ఎనిమిది రోజులు పాటు ఈ పోటీలు జరుగుతాయని అన్నారు. ఈ పోటీలను సందర్శించేందుకు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరవుతారని అన్నారు.

రంగా విగ్రహానికి ఘననివాళి

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ నియోజకవర్గం కాపు సేవా సమితి అధ్యక్షులు సుంకర. శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు సుంకర. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ముండ్లమూరు బస్టాండ్ నందు గల వంగవీటి మోహన్ రంగ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో నారా లోకేష్ బాబు “యువగళం” పాదయాత్ర జయప్రదం కావాలని కోరుకుంటూ అలానే వినుకొండలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాదయాత్రకు మద్దతుగా ఆదివారం నియోజకవర్గ కాపు సేవాసమితి పాదయాత్రలో పాల్గొంటున్నామని తమ పూర్తి సంఘీభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి వంగవీటి రంగ యువ నాయ కులు జవాంగుల. అనిల్ సాయి, బొమ్మిశెట్టి. ప్రసన్న, పోగుల. ఫణి ,ఆకుల. సాయి, సుంకర. గణేష్, సుంకర. కృష్ణ, సుంకర. మణికంత, శ్రీరామ్ శెట్టి. కోటే శ్వరరావు, కోటేశ్వరరావు, అడపాల. గణేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షలో భాగంగా పల్నాడు జిల్లాలో జరుగుతున్న పరీక్షా కేంద్రాలను ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఆదివారం పరిశీలించి, అక్కడ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పట్టణ పరిధిలో పరీక్ష జరుగుతున్న కేంద్రాలు నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజ్, నరసరావుపేట ఫార్మసీ కాలేజ్ మరియు నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలను సందర్శించి,పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సంధ్బంగా ఎస్పీ మాటలాడుతూ ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పరీక్ష ముగిసే వరకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టామని అన్నారు. నరసరావుపేట డీఎస్పీ విజయభాస్కరరావు, ఎస్బీ సీఐ ప్రభాకర్, రూరల్ సీఐ భక్తవత్సల రెడ్డి, వినుకొండ సీఐ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

పట్టణంలో గడప-గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-గురజాల: నగర పంచాయతీ పరిధిలోని 10, 11వ వార్డుల్లో ఆదివారం ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ గత మూడున్నర సంవత్సర కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించారు. ఆయన మాట్లాడుతూ నిరుపయోగంగా పడి ఉన్న ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన దూబచెరువును సుందరీకరించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్లు షేక్ బడే జానీ, మన్నెం కన్యాకుమారి ప్రసాదరావు, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ నాగుల్ మేస్త్రి, గడిపూడి చెన్నయ్య, పార్టీ నాయకులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రధమ చికిత్సపై శిక్షణ

విశాలాంధ్ర-నరసరావు పేట: ఆపదమిత్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పల్నాడు రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో కోటప్పకొండ నందు సెడప్ ట్రెనింగ్ సెంటర్లో బెల్లంకొండ, అమరావతి, అచ్చంపేట, రెంటచింతల మండలాల పరిధిలోని కృష్ణా నది పరివాహక ప్రాంతాల గ్రామ వాలంటీర్లు మరియు ఆశ వర్కర్స్‌కు ప్రధమ చికిత్స నందు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదంలో గాయపడిన వారికి, అగ్నిప్రమాదాలకు గురైన వారికి వైద్యశాలలకు తేసుకువెళ్లే లోపు ప్రధమ సహాయం ఏ విదంగా చేయాలి అనే అంశాలపై డాక్టర్ ఫణి కుమార్ వివరించారు. కార్డియాక్ అరెస్ట్ జరిగినప్పుడు సి.పి.ఆర్ ఏ విధంగా చేయాలి గుండెపోటు లక్షణాలు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు అందించవలసిన ప్రధమ చికిత్స గురించి డాక్టర్ శిరీష వివరించారు. ప్రమాదాలలో గాయపడిన వారిని తరలించే విధానం, గాయాలకు కట్టు కట్టే విధానం గురించి, అందించవలసిన ప్రధమ చికిత్స గురించి రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ పి. వెంకటేశ్వర రావు వివరించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, ‘టెన్ పాయింట్స్ ఫార్ములా’ సాధన కమిటీ కన్వీనర్ మాదాసు భాను ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పడికట్టు పదాలతో రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యం కాదని అన్నారు. రోడ్డు ప్రమాదాలతో అన్ని వర్గాల ప్రజలు తమ నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ప్రమాదాల నివారణకు చిత్తశుద్ధితో ‘టెన్ పాయింట్స్ ఫార్ములా’ త్వరగా అమలు చేయాలని సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, మేధావులు కోరారు. నేషనల్ హైవే మీద వాహనాలు నిలపకుండా పటిష్టంగా చర్యలు చేపట్టాలని, గుంటలు పడి, ఆక్రమణకు గురైన సర్వీస్ రోడ్లను మరమ్మతులు నిర్వహించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేసే వారితో ‘రోడ్డు సేఫ్టీ కమిటీ’ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నాయ కులు మురికిపూడి ప్రసాద్, హరిప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి, సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరవ రామసుబ్బాయమ్మ, పేలూరి రామారావు, సీఐ టీయూ నాయకులు పేరుపోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాధాకృష్ణ, డాక్టర్ మురళీ చంద్, జన క్రాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌస్ బాషా, కందా భాస్కరరావు, టీడీపీ అధికార ప్రతినిధి ఉరవకొండ మల్లిబాబు, జనసేన పార్టీ జిల్లా నాయ కులు షేక్ సుభాని, గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు శ్రీను నాయక్, అల్లా బక్షు, భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

చేసింది చెప్పేందుకే గడపగడపకు: మంత్రి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రజలకు మేలు చేసే విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి వివక్ష లేదని వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని చెప్పారు. పట్టణంలోని 21వ వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముందుగా షరాఫ్‌బజారులోని రామాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విష యంలో కులం, మతం, ప్రాంతం, పార్టీ వంటి విభేదాలు ఏవీ లేకుండా పనిచేస్తున్న ప్రభుత్వం తమదని చెప్పారు. ఏ పార్టీ వారైనా సరే ఎలాంటి వివక్ష లేకుండా సమానంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ కార్యకర్తలకు మాత్రమే పనిచేయాలని అప్పట్లో చంద్రబాబు నాయుడు బాహాటంగానే ప్రకటించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వార్డు ఇన్చార్జి ఆలపాటి పద్మావతి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు పరాన్ తలహాఖాన్, నాయకులు ఆలపాటి వెంకట్రావు, గ్రంధి శ్రీనివాసరావు, రావికింది సాంబశివరావు, పెరుమాళ్ల సత్యనారాయణ, తులాబంధుల సుధాకర్, మణిదీప్, గోల్డ్ సుభాని, పెన్నా సాంబశివరావు, పొట్టి రత్నబాబు పాల్గొన్నారు.

దీక్షలు, నిరసనలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-నరసరావుపేట: విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం ప్రారంభమై 600 రోజులైన సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఈ నెల 23, 24 తేదీల్లో జరిగే దీక్షలను, 25వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద చేపడుతున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయుసీ జిల్లా కన్వీనర్ కాసా రాంబాబు కార్మిక, కర్షక, ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న భారీ పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్‌ని అమ్మడాన్ని ఏఐటీయుసీ తీవ్రంగా ఖండిస్తున్నామని, విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం కోసం విశాఖ నగరంలో ఈ నెల 27న మహా గర్జన జరుగునుందని, సంఘీభావంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఏఐటీయుసీ ఆధ్వర్యంలో దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు చిన్న జాను సైదా, రాజు, శీను, ఖాజావలి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మూన్నాళ్ల ముచ్చటగా అత్తులూరు రోడ్డు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : రోడ్డు వచ్చిందని మురిసిపోయిన మూడు నెలలకే నాణ్యత లోపంతో యధారాజా తథా ప్రజా అన్న చందాన బుచ్చయ్య పాలెం వయా రామాపురం అత్తలూరు రోడ్డు మోకాళ్ళ లోతు గుంతల మయంగా మారింది. రోడ్డు కింద ఏర్పాటుచేసిన గ్రావెల్ సైతం బయటపడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇలాంటి నాణ్యత లోపంతో ప్రజల కళ్ళ నీళ్లు తూర్చేందుకు ఏర్పాటు చేశారని వాహన చోదకులు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణలోపమా క్వాలిటీ కంట్రోల్ కమిషన్లకు కక్కుర్తికి పడి ఇలాంటి రోడ్లకు అనుమతులు ఇస్తున్నారా మరి బిల్లులు ఏ విధంగా చేస్తున్నారు అర్థం కావట్లేదని ప్రజల గుసగుసలాడుతున్నారు. సంబంధిత అధికారులు రోడ్లను ఒకసారి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మునమాకలో అరవిందబాబు పర్యటన

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని మునమాక గ్రామంలో ఆదివారం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు పర్యటించారు. ఆ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు అడుసుమల్లి భిక్షపతి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండలంలో పార్టీ అభివృద్ధికి, విస్తరణకు భిక్షపతి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చల్లా సుబ్బారావు, మాబు, వడ్లమూడి కిషోర్, పల్లెల నాగిరెడ్డి, ఉమ్మర్ పాల్గొన్నారు.

జై భీమ్ భారత్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : జై భీమ్ భారత్ పార్టీ వినుకొండ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థిగా సురభి వెంకటేశ్వర్లును ఆ పార్టీ అధినేత ప్రకటించారు. జై భీమ్ భారత్ పార్టీ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని హోటల్ ఐలాపురంలో జరిగిన సమావేశంలో జై భీమ్ భారత్ పార్టీ అధినేత మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో వినుకొండ నియోజకవర్గం నుంచి తమ పార్టీ అభ్యర్థిగా సురభి వెంకటేశ్వర్లు ఎంపిక చేసినట్లు ప్రకటించారు. జై భీమ్ భారత్ పార్టీ ఆశయాలను గ్రామ గ్రామాన పర్యటించి విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-ఈపూరు : రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని బోడిశంభునివారిపాలెం గ్రామ సమీపాన గుంటూరు కర్నూలు హైవే రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం శావల్యాపురం మండలం గుర్రంవారిపాలెం గ్రామానికి చెందిన గుర్రం ఏడుకొండలు పనుల నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై వినుకొండ పట్టణానికి వెళ్లి తన స్వగ్రామానికి తిరిగి వస్తున్న సమయంలో మార్గం మధ్యలో బోడి శంభునివారిపాలెం గ్రామానికి సమీపానికి రాగానే ఒక్కసారిగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో ఏడుకొండలకు తీవ్ర గాయాలయ్యాయని, క్షతగాత్రున్ని వినుకొండ వైద్యశాలకు తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తీసుకువెళ్ళినట్లు తెలిపారు.

విద్యుత్ షాక్‌కు గురై కార్మికుడి మృతి

విశాలాంధ్ర-మాచర్ల: విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన తాపీ కార్మికుడు తుమ్మల లక్ష్మయ్య(38) కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ప్రభుత్వ వైద్యశాలలో తుమ్మల లక్ష్మయ్య మృతదేహాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ లక్ష్మయ్య ఆదివారం ఉదయం మాచర్ల నుండి మంచి మంచికల్లు గ్రామంలో ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న ధాన్యపు నిల్వ గదుల నిర్మాణపు పనికి వెళ్లాడు. అయితే సిమెంటు కలిపేందుకు నీటి కోసం అక్కడే ఉన్న విద్యుత్తు మోటార్ స్విచ్‌ను ఆన్ చేశాడు. షాక్ తగలడంతో లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. ఆయన కుటుంబానికి ఏఐటీ యూసీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో గొట్టి ముక్కల రామదాసు, ఆలేటి బాబు, బత్తిన వెంకటేశ్వర్లు, శ్రీను, చల్లా పిచ్చయ్య, మాచర్ల మంగయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు

యస్.యస్.సి మార్క్స్ లిస్ట్ పోయినది

చపారపు శ్రీకాంత్ రెడ్డి తండ్రి వెంకటరెడ్డి అను నేను పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, శిరిగిరిపాడు గ్రామ నివాసినైయున్నాను. అయితే ఈ నెల 20వ శిరిగిరిపాడు నుండి మాచర్లకు నివాసం మారుతుండగా నాకు సంబంధించిన **10వ తరగతి మార్క్స్ లిస్ట్ (నెం.1614129459)** కనిపించకుండా పోయినది. ఎంత వెతికినను కనబడలేదు. ఎవరికైనా కనిపించిన ఎడల సెల్ **9392127284** నెంబర్ కు తెలియజేయగలరు.

వాలీబాల్ పోటీలకు సూరేపల్లి విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర - భట్టిప్రోలు : రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు నుంచి తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని యరగళ్ళ వీర రాఘవమ్మ ఎంపికైనట్లు మండలంలోని వీపీఅండ్ జీఎస్ఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసశర్మ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 23,24 తేదీల్లో కర్నూలులో జరగనున్న రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అండర్ - 17 ఛాపియన్ షిప్ పోటీలకు వీర రాఘవమ్మ జిల్లా జట్టులో ఆడనున్నట్లు చెప్పారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి.వి.ఎస్. నాగేశ్వరరావు జిల్లా జట్టుకు కోచ్‌గా ఎంపిక కావడం అబినందనీయమన్నారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థినిలను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వేపూరి చలమయ్య, కార్యదర్శి రావు రమణారావు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

వైద్యానికి మాజీ సైనిక సంక్షేమ సంఘం చేయూత

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని యాజలి గ్రామానికి చెందిన దామర్ల బాబురావు కుమారుడు గురుచరణ్ ఇటీవల విద్యుత్తు షాకుకు గురై తీవ్ర గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు వైద్యం నిమిత్తం రూ.6500 ఆదివారం అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు షేక్ కరిముల్లా, గ్రామ వైసీపీ నాయకులు పేరాల వెంకటసురేష్, శ్యాంబాబు, తాండ్ర శ్రీరామ్ తదితరులున్నారు.

టీడీపీ మండలాధ్యక్షునికి మాతృవియోగం

విశాలాంధ్ర - కర్లపాలెం : తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు తల్లి నాగరత్నమ్మ ఆదివారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో టీడీపీ నియోజవకర్గ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ, పార్టీ నాయకులు నక్కల వెంకటస్వామి, షేక్ బాజీ, పిట్ల వసంతరెడ్డి, బొద్దుకూరి విజయ, మద్దాల ముసలయ్య,దాసు, రఫీ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంతో రెండు నిమిషాలు ఆలస్యం

గాయాలతో పరీక్షా కేంద్రానికి అభ్యర్థి అనుమతించని అధికారులు

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నో ఆశలతో పోలీసు ఉద్యోగం సాధించాలనే కఠోర శ్రమతో కష్టించి చదివిన అభ్యర్థి పరీక్ష రాసేందుకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో గాయాలై రెండు నిమిషాల ఆలస్యంతో పరీక్ష రాయలేక వేదన చెందిన సంఘటన బాపట్లలో ఆదివారం చోటుచేసుకుంది. పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెంకు చెందిన ఆట్ల భూలక్ష్మి తన తండ్రితో కలిసి పరీక్ష రాసేందుకు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా కర్లపాలెం వద్ద రోడ్డు ప్రమాదం జరిగి ఇరువురికి గాయాలయ్యాయి. అనంతరం దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకుని గాయాలకు కట్లు వేసుకుని పరీక్ష కేంద్రానికి వెళ్లే సరికి రెండు నిమిషాలు ఆలస్యమైంది. దీంతో సిబ్బంది భూలక్ష్మిని లోపలికి అనుమతించలేదు. రోడ్డు ప్రమాదం జరిగింది గాయాలయ్యాయి చూడండి అని సిబ్బందిని వేడుకొన్న ఏ మాత్రం కనికరించలేదు. దీంతో భూలక్ష్మి కన్నీరుమున్నీరైంది.

నిరుపేద టైలర్స్‌ను ఆదుకోవడమే లక్ష్యం

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవ కోట మల్లికార్జున స్వామి టైలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం స్థానిక సూర్య కాలీ ఫంక్షన్ ప్లాజాలో ఆదివారం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నవ్యాంధ్ర టైలర్స్ రాష్ట్ర అధ్యక్షులు కానుగుల నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ఒంగోలు నగర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, ప్రత్యేక ఆహ్వానితులుగా అలపర్తి శ్రీనివాసరావు బాపట్ల లైన్స్ క్లబ్ అధ్యక్షులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కానుగుల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పేద టైలర్స్‌ను గుర్తించి వారికి 50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలని, టైలరింగ్ షాపులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న టైలర్స్ ఫెడరేషన్‌కు రూ.50 కోట్లు నిధి ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా కమిటీకి ఆర్థికంగా, సామాజికంగా తన సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా 25 మండలాల టైలర్స్ హాజరయ్యారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత అవ్వారు సుబ్రహ్మణ్యం, అలపర్తి శ్రీనివాసరావును రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మహిళా టైలర్స్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు వేల్పుల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగుల భాస్కరరావు, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి ఎస్కే ఖిసర్, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఉప్పలపాటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

25న జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ధృతి మల్టి స్పెషాలిటీ హాస్పిటల్, ఏపీ యూడబ్ల్యూజే నగర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25 బుధవారం ఉదయం 8గంటలకు స్థానిక గౌరీశంకర్ థియేటర్ రోడ్డులో ఉన్న ధృతి హాస్పిటల్ నందు జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారని హాస్పిటల్ ఎండీ, జనరల్ మెడిసిన్ డాక్టర్ ఆర్.హరికృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆదివారం హాస్పిటల్ ప్రాంగణంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ బ్లడ్ షుగర్, హిమోగ్లోబిన్, లిపిడ్ ప్రొఫైల్, కిడ్నీ ఫంక్షన్, లివర్ ఫంక్షన్, థైరాయిడ్ టెస్ట్, చెస్ట్ ఎక్స్‌రే, ఈసీజీ, 2డీ ఎకో టెస్ట్‌లు ఈ ఉచిత వైద్య శిబిరంలో చూస్తారన్నారు. అదేవిధంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్, డెంటల్ స్కానింగ్‌లు కూడా చేస్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఈ నెల 24వ తేదీ లోపు 9858190190 అనే టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని డాక్టర్ హరికృష్ణ కోరారు. ఈ సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే నగర అధ్యక్షులు వి.కిరణ్‌కుమార్, సెక్రటరీ కె.ఫణీంద్ర, కోశాధికారి ఆసిఫ్, ఐజేయూ సభ్యులు గిరిధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కరీం తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో కౌలురైతు మృతి

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని లక్ష్మీపురం గ్రామ కౌలురైతు అప్పుల బాధతో పురుగుమందు తాగి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. వివరాల ప్రకారం లక్ష్మీపుర గ్రామానికి చెందిన చెన్నూరి కొండలు (40) అనే కౌలు రైతు కొన్ని సంవత్సరాలు పొలం కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ ఏడాది పది ఎకరాలు పొలం కౌలు తీసుకొని వ్యవసాయం చేయగా ఆశించినంతగా పంట దిగుబడి రాకపోవడంతో అప్పులు అధికమయ్యాయి. ఈ అప్పుల బాధ భరించలేక ఆదివారం తెల్లవారుజామున ఇంట్లో పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమారై ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విశాఖ ఉక్కుకోసం ఉద్యమిద్దాం: సీపీఐ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కును కాపాడుకుందాం అంటూ సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 27న విశాఖలో నిర్వహించనున్న కార్మిక మహాగర్జన విజయవంతం చేయాలని కోరారు ఆదివారం భట్టిప్రోలులోని ఏఐటీయూసీ కార్యాలయంలో గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం 600 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 23 24 తేదీల్లో రెవెన్యూ డివిజన్ కార్యాలయాల వద్ద జరిగే దీక్షలు, 25న కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు నిరసన కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు, ఏఐటీయూసీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడాన్ని సీపీఐ, ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సాధన కోసం ఆ నాడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో ఉద్యమించి 32 మంది ప్రాణాలు బలిదానం చేయగా 62మంది శాసన సభ్యులు, ఏడుగురు పార్లమెంటు సభ్యులు తమ పదవులను, 26వేల మంది రైతుల భూములను త్యాగం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. విశాఖ నగరంలో ఈ నెల 27న జరుగుతున్న మహా గర్జనకు సంఘీభావంగా సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆర్.డి.ఓ కార్యాలయాల వద్ద ఈ నెల 23,24 తేదీలలో జరుగు దీక్షలను జయప్రదం చేయాలని బాలాజీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బందారు శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు టి.రఘురాం ప్రసాద్, నాగరాజు, బాజీ, రాజుద్దీన్, హంరీష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో మొత్తం 15 పరీక్ష కేంద్రాలలో ఆదివారం కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు జరిగాయి. ఎస్పీ వకుల్‌జిందాల్ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్, సెంయింట్ అన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలలో ఉన్న 4 పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ అధికారులకు, ఇన్విజిలేటర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 15 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మొత్తం 620 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్ ఇన్చార్జిగా నియమించి ముగ్గురు డిఎస్పీలను, ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక సీఐ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించామన్నారు. పరీక్షలకు 8106 మంది అభ్యర్థులు హాజరయ్యారని వారిలో 6501 మంది పురుషులు, 1608 మంది మహిళలు ఉన్నారన్నారు. 460 మంది అభ్యర్థులు హాజరు కాలేదన్నారు. కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు ముందు నుంచే పటిష్ట చర్యలు తీసుకున్నామని పరీక్ష కేంద్రాల వద్ద కో-ఆర్డినేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఎగ్జామ్స్ సెంటర్లు తనిఖీ చేయుట ప్రాథమిక స్థాయి నుంచి అభ్యర్థులకు కావాల్సిన ఏర్పాట్లు చేయటం వలనే జిల్లాలో కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా పూర్తి చేయగలిగామన్నారు. ఎక్కడ ఏటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తుతో అభ్యర్థులకు ఏటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతమైన వాతావరణంలో పోటీ పరీక్షలు నిర్వహించగలిగామన్నారు. జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్ ఎం.వేణుగోపాలరావు (సెంటెన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపల్)ను, 15 సెంటర్ల చీఫ్ సూపరెండెంట్ లను, ఇన్విజిలేటర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

25న దీక్షను జయప్రదం చేయండి: సీపీఐ

విశాలాంధ్ర - బాపట్ల : విశాఖ ఉక్కు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 25వ తేదీన కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపట్టనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుతో ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రవేటీకరణ చేయటాన్ని సీపీఐ, ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పిలుపు మేరకు దీక్ష చేపట్టనున్నామని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్ పాల్గొననున్నారని అందరూ హాజరై జయప్రదం చేయాలని సింగరకొండ పిలుపునిచ్చారు.

చీప్ ట్రిక్స్‌తో విమర్శలు చేస్తే ప్రజలే సమాధానం చెబుతారు

విశాలాంధ్ర-అమరావతి : ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై చీప్ ట్రిక్స్‌తో విమర్శలు చేస్తే ప్రజలే సమాధానం చెబుతారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం అమరావతి రెండో సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి మూడేళ్లలో తమ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. తమ ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న మద్దతును జీర్ణించుకోలేక కొందరు చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం జరిగిన అభివృద్ధికి.. తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధికి తేడాను ప్రజలు ఇప్పటికే గమనించారన్నారు. అందుకే విపక్షాలు జీర్ణించుకోలేక తమపై చౌకబారు రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే.. నేరుగా తననే సంప్రదించొచ్చని చెప్పారు. కొంతమంది వ్యక్తులు కావాలనే కుట్రలు చేస్తున్నారని.. వారికి తమ పనితీరుతోనే సమాధానం చెబుతామన్నారు. గత ఎన్నికల సమయంలో కూడా అమరావతి ముస్లిం కాలనీలో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టే పనులు చేశారని.. ఇప్పుడు మళ్లీ అదే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కానీ ఇక్కడ ముస్లిం సోదరులు తనకు అండగా నిలిచారన్నారు. అమరావతిలో సుమారు 870 ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తే.. వాటిలో 190కిపైగా ఇళ్ల స్థలాలు ముస్లిం సోదరులకే అందజేశామని చెప్పారు. నీచ రాజకీయాలు చేస్తున్న వ్యక్తులు.. మూడేళ్లలో తమ ప్రభుత్వం అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధిలో కనీసం పావుశాతమైనా గత పాలకులు చేశారా అని నిలదీశారు. ఏ ఇంటికి ఎంత సంక్షేమం అందిందో తాను చెప్పగలనని.. కావాలంటే దీనిపై చర్చకు వచ్చే దమ్ముందా అని విపక్షాలకు సవాల్ విసిరారు. అమరావతిలో రూ.32 కోట్లతో సంక్షేమాభివృద్ధి చేస్తున్నామన్నారు. అమరావతి-బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు మంజూరు చేయించామని, గత పాలకులు కనీసం రోడ్డుపై తట్ట మట్టి వేశారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కళ్లు తెరుచుకోకపోతే ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండల కేంద్రమైన భట్టిప్రోలులోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా భట్టిప్రోలు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇన్‌ఛార్జీ ఏఈ ఏడుకొండలు ఆదివారం తెలిపారు. మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భట్టిప్రోలులో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు సదరు విషయాన్ని గమనించి సహకరించాలని ఏడుకొండలు కోరారు.

దేవాలయాలను సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపరాంతకంలో వెలసిన ఉబయ దేవాలయాలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మల్లికార్జునరావు దంపతులు సందర్శిం చారు. ముందుగా శివాలయంలో మంగళ వాయిద్యాలతో ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారులు విశ్వం, ప్రసాద్ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు పలికారు. ఆయన వెంట ఆలయ నిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి,ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఆయన వెంట వున్నారు.

లోకేష్ పాదయాత్ర జయప్రదం కోరుతూ పూజలు

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : నారా లోకేష్ యువగళం పాదయాత్ర జయప్రదం కావాలని కోరు కుంటూ పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మదమంచిపాడు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, కోడెల శివరామ్ కృష్ణ తదితరులు హాజరయ్యారు. అలాగే నియోజకవర్గ నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా ప్రత్యేక పూజలు అనంతరం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజా సమూహం మధ్య ఏనుగుపాలెం రోడ్డు నుంచి మధమంచిపాడు ఆంజనేయ స్వామి దేవాలయానికి పాదయాత్రగా తరలివెళ్లారు. ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, యరపతినేని శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. ప్రత్యేక వాహనంపై నుంచి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. లోకేష్ పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తున్నట్లు చెప్పారు. జీవో నెంబర్ ఒకటిపై కోర్టులు ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన సిగ్గులేదన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వానికి కోర్టుల నుంచి ఈ తరహా అక్షింతలు పడ్డ దాఖల లేదన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నప్పుడు తెలుగుదేశం అడ్డుకొని ఉంటే ఆయన పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్రతో రాష్ట్రంలో వైసీపీ పాలన పతనం అవుతుందన్న భయంతోనే అడ్డంకులు సృష్టిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పని చేయటమే అనంత్‌కు నివాళి

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రజా సమస్యలపై నిరంతరం పని చేయటమే అనంత్‌కు ఘన నివాళి అని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు అన్నారు. ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన తాడేపల్లి, సుందరయ్య నగర్‌కు చెందిన సీపీఎం అభిమాని సంకరాపు అనంతరావు సంతాప సభ ఆదివారం సుందరయ్య నగర్‌లో సీనియర్ జర్నలిస్టు ఉన్నం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో బాబురావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నారని, వాటికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాలని అన్నారు. అనంత్ అకాల మృతి చెందటం బాధాకరమని జోహర్లు అర్పించారు. ఈ సభలో విజయవాడ ఎంబీ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ, తాడేపల్లి రూరల్ మండల సీపీఎం కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కొలనుకొండ మాజీ సర్పంచ్ కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంగాల సాంబశివరావు, ప్రజాశక్తి దినపత్రిక సహ సంపాదకులు కె.గడ్డన్న, సీపీఎం పట్టణ నాయకులు కొట్టే కరుణాకరరావు, సోలా ముత్యాలరావు, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు ఆర్వీ రాఘవయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నారిన నాగేశ్వరరావు, ఐద్వా నాయకులు కె.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ బిల్లులు సచివాలయంలో చెల్లించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : కరెంటు బిల్లులను ఇకపై గ్రామ సచివాలయంలో చెల్లించి రసీదులు పొందాలని విద్యుత్ ఏఇ జే భూరాజు తెలిపారు. ఆదివారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ప్రతి గ్రామంలో సచివాలయం వద్ద హౌసింగ్ బిల్లులు వ్యవసాయ బిల్లులు చెల్లించేలా ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. సిబ్బంది గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నెల నెల క్రమం తప్పకుండా విద్యుత్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

భైరవకోనను సందర్శించిన కర్నూలు జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన పర్యాటక కేంద్రమైన భైరవకోనను కర్నూలు జిల్లా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సందర్శించి పూజలు చేశారు. ఆదివారం ఆయన భైరవకోనలోని వాటర్‌పాల్స్‌ను, ప్రముఖ దుర్గాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు భైరవకోనలోని ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వారి మిత్రమండలికి భైరవకోన అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పీరం సత్యనారాయణరెడ్డి, పీరం భైయపురెడ్డి, పీరం నాగేశ్వరరెడ్డి, కోనేటి కొండారెడ్డి ఉన్నారు.

భూముల అమ్మకానికి ముందుకు రాని రైతులు

విశాలాంధ్ర-తాడికొండ : రాజధాని అమరావతి పరిసర ప్రాంతాలలో ఉన్న రైతులు భూముల అమ్మకానికి ముందుకు రావడం లేదు. 2014లో రాజధాని రావడంతో ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. రూ.10 లక్షలు విలువ చేయని భూములు కోట్ల రూపాయలకు చేరాయి. గత టీడీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లింది. రైతులు తమ భూములను లక్షల కోట్లకు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నాటి నుంచి నేటి వరకు భూముల ధరలు పడిపోయాయి. గతంలో కోటి రూపాయల పలికిన భూములు నేడు రూ.50 లక్షలు అంటే కొనే పరిస్థితి లేకుండా పోయింది. అయితే 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని రైతులు నమ్మకంగా ఉన్నారు. మా భూములకు రెక్కలు వస్తాయని కోట్ల రూపాయలకు అమ్ముకోవచ్చు అనే ఉద్దేశంతో రైతులు తమ భూములను అమ్ముకోవడానికి ముందుకు రావడం లేదు. ఎవరైనా వ్యాపారులు భూములు కొనడానికి ముందుకు వచ్చిన అమ్మడానికి రైతులు ముందుకు రావడం లేదు. ఒకవేళ వచ్చిన ధరను పెంచేస్తున్నారు. వ్యాపారులు సైతం తక్కువ ధరకు భూములు అడుగుతున్నారు. మరోకొద్ది రోజులు నిరీక్షిస్తే 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ భూములను మంచి ధరకు అమ్ముకోవచ్చని భావనలో ఉన్నారు. వ్యాపారులు గ్రామాలలో మధ్యవర్తుల ద్వారా తిరుగుతున్నారు. అయినా భూములు అమ్మేందుకు రైతులు సిద్ధంగా లేరు. అధిక ధర వచ్చేవరకు వేసి చూద్దామనే ఆలోచనలో ఉన్నారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

విద్యుత్ సమస్య పరిష్కారంతో రైతుల హర్షం

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : ఎన్నో ఏళ్లుగా పరి ష్కారం కానీ విద్యుత్ సమ స్యను మండల విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించ డంతో గోకరాజుపాలెం రైతులు హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లో వెళ్తే పిట్టలవానిపాలెం మండల పరిధిలోని గోకరాజుపాలెం గ్రామంలోని రైతులు వ్యవసాయ నిమిత్తం విద్యుత్ కనెక్షన్లు లేకపోవడంతో ఎన్నో ఏళ్లు నుంచి అవస్థలు పడుతున్నారు. దీంతో రైతులు ఈ సమస్యను విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన ప్రత్యేక తీసుకొని ప్రభుత్వం నుండి రూ.16 లక్షలు సబ్సిడీ ఇచ్చే విద్యుత్ శాఖ వారు పెట్టిన ట్రాన్స్ఫర్మర్స్ మేళా నుండి 4 ట్రాన్స్ఫర్మర్స్‌ను ఏర్పాటు చేసి 20 నూతన విద్యుత్ కనెక్షన్ విద్యుత్ ఏఈ ఇచ్చారు. ఈ సందర్భంగా తమ సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్‌ను ఆదివారం గోకరాజుపాలెం గ్రామ రైతులు కలిసి ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.

సర్వం కోల్పోయిన కుటుంబాలకు టీడీపీ అండ

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : బాపట్ల నియోజకవర్గ బాపట్ల పట్టణం 11వ వార్డు ఇందిరానగర్‌కు చెందిన ఈపూరి నాగేంద్రమ్మ ఇల్లు ప్రమాదవశాస్తూ అగ్ని ప్రమాదానికి గురైంది. ఆదివారం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నరేంద్ర వర్మ రాజు బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ రాజు పార్టీ నాయకులతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల అవగాహనకే లోకేష్ పాదయాత్ర

విశాలాంధ్ర - భట్టిప్రోలు : రాష్ట్రంలో నిస్తేజంతో వున్న యువతలో చైతన్యం తేవటానికి, అసహనంతో వున్న ప్రజల సమస్యల అవగాహనకే ప్రజాస్వామ్యయుతంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా వివరించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 400 రోజులు 4000 కిలోమీటర్లు కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు లోకేష్ చేయబోతున్న పాదయాత్రతో వైసీపీ శ్రేణులు బెంబేలెత్తిపోతున్నారని పాదయాత్రకు ఆటంకాలు, అవరోధాలు సృష్టించే యత్నాలు చేస్తారన్నారు. పాదయాత్రను అడ్డుకునే శక్తులను ఎదుర్కొనే విధంగా తెలుగుదేశం శ్రేణులు సిద్ధంగా వున్నారని, ప్రజల ఆశీస్సులతో యువగళం పాదయాత్ర విజయవంతం అవుతుందని సాయిబాబా ఆకాంక్షను వెలిబుచ్చారు. వైసిపి ప్రభుత్వం చేసే కుట్రలు, కుతంత్రాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని సాయిబాబా అన్నారు.

డాక్టర్ పవన్‌కుమార్‌కు 'బెస్ట్ న్యూరాలజిస్ట్ అవార్డు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరుకు చెందిన న్యూరాలజిస్ట్ డాక్టర్ చెరుకూరి పవన్‌కుమార్ 'బెస్ట్ న్యూరాలజిస్ట్ అవార్డు'ను అందుకున్నారు. వరల్డ్ వైడ్ ఎచీవర్స్ సంస్థ ఈ నెల 19న ఢిల్లీలో హెల్త్ కేర్ లీడర్ సమ్మిట్ అండ్ అవార్డ్స్-2023 కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సినీ హీరోయిన్ భాగ్యశ్రీ, ఎంపీ, నేషనల్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ డాక్టర్ కిరీట్ సోలంకీ చేతుల మీదుగా డాక్టర్ పవన్‌కుమార్ అవార్డు అందుకున్నారు. గుంటూరు సాంబశివపేటలో 2015 నుంచి న్యూరాలజిస్ట్‌గా వైద్య సేవలందిస్తున్న డాక్టర్ పవన్‌కుమార్ అవార్డు అందుకున్న సందర్భంగా గుంటూరుకు చెందిన పలువురు వైద్యులు, ఐఎంఎ నేతలు ఆదివారం ఆయనకు అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే ఆర్కేకి కృతజ్ఞత తెలిపిన మెల్లెంపూడి కాలనీవాసులు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని మెల్లెంపూడి ఎస్సీ స్మశాన వాటిక సరిగ్గా లేకపోవడం వలన కాలువ కట్ట రోడ్డు పక్కన అంత్యక్రియలు చేసుకోవాల్సి వస్తుందని చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకువెళ్లగా.. వెంటనే స్పందించిన ఆయన 25 సెంట్లు స్థలములో సుమారు రూ.20 లక్షల వ్యయంతో స్మశానం ప్రహరీగోడ, బోరుపంప్, షెడ్, కరెంటుస్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయించారు. తమ సమస్యను తెలిపిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరింపజేసిన ఎమ్మెల్యే ఆర్కేకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

సీపీఎం సభ్యులు కతారి శ్రీనివాసరావు మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి నేతాజీ సెంటర్‌కు చెందిన సీపీఎం పార్టీ సీనియర్ సభ్యుడు కతారి శ్రీనివాసరావు (55) ఆదివారం సాయంత్రం 5గంటల సమయంలో అనారోగ్యంతో ఇంటి వద్ద మృతి చెందారు. సోమవారం ఉదయం అంత్యక్రియలు జరుగుతాయని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. కతారి శ్రీనివాసరావు మృతి పట్ల సీపీఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, రూరల్ మండలం కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పట్టణ నాయకులు గాదే సుబ్బారెడ్డి, సోలా ముత్యాలరావు, స్థానిక శాఖ కార్యదర్శి గంజి శ్రీనివాసరావు, నాయకులు పలగాని లక్ష్మణరావు, చింతా శ్రీరాం, ఎండి. బాజీ, మాజీ కౌన్సిలర్ ఓలేటి రాము తదితరులు శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కోటేశ్వరమ్మ మృతికి సంతాపం

విశాలాంధ్ర-ఒంగోలు : సీపీఐ పార్టీ సభ్యురాలు దిడ్ల కోటేశ్వరమ్మ(55) ఆదివారం మృతి చెందారు. ఆమె మృతికి సీపీఐ ఒంగోలు నగర సమితి సంతాపం తెలియజేసింది. సీపీఐ ఒంగోలు నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, ఎస్‌డి సర్దార్, కైలా అజయ్, చినిగే సుబ్బారావు కోటేశ్వ రమ్మ మృతదేహం సీపీఐ జెండాని కప్పి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ కోటేశ్వరమ్మ కుటుంబం తాతలు, తండ్రుల నాటి నుండి సీపీఐ పార్టీ సభ్యులుగా ఉన్నా రన్నారు. పార్టీకి ఎనలేని సేవలు చేశారన్నారు. కోటేశ్వరమ్మ మృతి పేర్నమిట్ట సీపీఐ పార్టీకి తీరని లోటన్నారు.